**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.31-08-2018.**

# మైనర్ బాలిక కిడ్నాప్ మరియు అత్యాచారం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెం.680/ 2012 సెక్షన్ 366, 376 (2)(ఐ) ఐ.పి.సి** నిందితుడైన విజయవాడ, కృష్ణలంక భ్రమరాంభపురం సాయిబాబా గుడి కరకట్టకు చెందిన దండవెల వెంకన్న (25)పై ది.31.08.2018న మహిళా సెషన్స్ న్యాయస్థానంలో నేరం రుజువైనందున నిందితుడికి 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న నిందితుడు గతంలో భ్రమరాంభపురం స్వర్గపురి 2వ లైనులో 9వ తరగతి చదువుతున్న బాలికను ప్రేమిస్తున్నాని, వివాహం చేసుకుంటానని చెప్పి బాలిక వెంటపడటం జరిగింది. బాలిక సోదరునికి స్నేహితుడైన నిందితుడు తరచూ బాలిక ఇంటికి రాకపోకలు సాగిస్తూ ఇంట్లో బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేయడం జరిగింది. అనంతరం ది.30.10.2012న బాలికను నమ్మించి ఆమెను వాంబే కాలనీకి తీసుకువెళ్ళి, అక్కడ ఒక ఇంట్లో పెట్టి అత్యాచారం చేసి, రెండు రోజుల అనంతరం ఇతర ప్రాంతానికి వెళ్ళి వివాహం చేసుకుంటానని చెప్పి, అక్కడి నుండి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌కు రాగా అక్కడ బాలిక సోదరుడిని చూసి పైన పేర్కొన్న నిందితుడు పారిపోవడం జరిగింది. అనంతరం జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు బాలిక తెలియజేయగా బాలిక తల్లిదండ్రులు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసిన కృష్ణలంక పోలీసులు తదుపరి దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో 11 మంది సాక్షులను విచారించగా ప్రాసిక్యూషన్ తరపున గరిమెళ్ళ దైవప్రసాద్ గారు వాదించడం జరిగింది. ఈ కేసులో నిందితుడైన దండవెల వెంకన్న (25)పై ది.31.08.2018న నేరం రుజువు కావడంతో మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎం.భబిత గారు నిందితుడికి 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసును సిఏంఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారు పర్యవేక్షించడం జరిగింది.

---xx---